పాకీవంశం నిలపనా? కాబూల్‌వాని అప్పు తీర్చనా? లేక, లోకాని కిన్ని అమావాసలని తెలియచెప్పనా ?

.... .... .... .... ....

# పునాది త్రవ్వ

ఎవడో ఒకడు తవ్వాలి. ఎవర్తో ఒకర్తు మొయ్యాలి అని చెప్పి భగవంతుడు ఆదిని వోయిద్దర్ని ప్రత్యేకించి కట్టడపు పునాదులు తియ్యడానిగ్గాను సృష్టించి వున్నట్టుగా, ఓ మగవాడు ఓ ఆడది నాటి ఉదయం పనిలో ప్రవేశించి చూపఅ నాకరిస్తూన్నారు.

కొత్తగా ఇల్లు కడుతూవున్న యజమాని ఆ యింటి నమూనా గమనిస్తూ తన స్నేహితునితో ఎత్తు ప్రదేశమ్మీద నిలబడి చుట్టూ తిలకిస్తూ వున్నాడు.

బాల్య యౌవన కౌమార వార్ధక్యావస్థలు దైనందినం తనకు 'తప్పనిసరన్నట్టు ఎప్పటివలె పుట్టి పెరిగి సూర్యుడు విశ్చింతగా ఎండకాస్తూవుంటే ఒకానొక ముసిలివాడు తానంత వఅకూ ఆశ్రయించి కూర్చునివున్న చింతచెట్టు విడిచిపెట్టి— కాలం శీతాకాలం కావడంచేత, ఎండలోకి దేకి మేకై వున్నాడు.

కొత్తయింటికట్టు ప్రదేశానికి చింతచెట్టుపట్టు కనిపిస్తూనే వుంటుంది. చింతచెట్టు దిగువను మైదానమ్మీదవుంది.

తనకొడుకు పాటుపడుతూన్న దదే ఆమెఆకేయని తనకు తెలిసివుండిన్నీ, తన కొడుక్కి కార్యరూపకంగా కాకపోయినా, గణనరూపకంగా కాకపోయినా, పదముపాడో పలుకాడో, ఆ మెట్ల మెట్లయెక్కేకన్న ఈ చెట్టెక్కడమే సుళువని అటే

నిస్పృహెజెంది మెట్టంత చూడక ఆ వృద్ధుడు చెట్టంకే పరిపాటిగా చూడ్డం అలవాటు చేసికొని వున్నాడు.

ఇంతమంచి ఈ ఇహలోకంలో వున్నారన్న మాటేగాని నాటివుదయం ఊరకే కడచిపోతూవున్నదన్న సంగతి కనిపెట్టిన మహానుభావు డొక్కడూలేడు అక్కడ ! ఇంటికి శంఖుస్థాపన చేసిన ముహూ ర్తబలిమినిబట్టి కావచ్చును—ఆపాటిమీద నాటి ఎండన్నది కాయడమే నేర్చివుందికాని, తీయడం నేర్చి వుండ లేదు. అందరిదృష్టి ఇల్లు పైకి వేవేగం లేవాలి, ఆ మాసంలోనే గృహౖపవేశం కావాలనే సంకల్పంమీదనే కేంౖదీకరించివుంది. కాని, నిజంగా ఆస్థైర్యం నాటి ౖపకృతిలోవుందా ? లేదు.

*　　　*　　　*

పరిసరంలో ఆ ఉదయపుఘటికనే ఆ ఊరికంతకూ గురు తయించవి అనిపించుకు పేరువడసిన " పెద్దాంబోతు " చచ్చి పోయింది. దాన్ని బండిమీద పరుండబెట్టి, పచ్చని కొబ్బరి మట్టల్తో కప్పి, పాటకపుమూకజనం, తప్పెట్లతో, తాళాల్తో, భజనల్తో, బాజాల్తో, ఎక్కడోక్కో పాతెయ్యటానికి తీసుకుపోతూ వున్నారు. వారంతా—" పెద్దాంబోతే పోయిందే మనమా నిల్చి వుండేద " ని అనుకోసాగారు. అలా అనుకొంటూ అడుగడుక్కీ ఆగుతూ ఊరంతా దాన్ని ఊరేగించి, బండినుంచి దించి, ఊరి బయట పాతించేసరికి సూర్యా స్తమానం అయింది.

పెద్దాంబోతు చావు చప్పుడు ఊరంతా మారుౖమోగింది. అందరికీ విషాదం కలిగించింది—ఒక్క పునాది ౖతవ్వుపనిలో వున్న ఆ యిద్దరికూ తప్ప ! వాళ్ళకు వినిపించనేలేదు ఆబాజా ! వాళ్ళకు కనుపించనేలేదు ఆ దృశ్యం !

*　　　*　　　*

గృహయజమాని తన స్నేహితునితో ఏదో చర్చించి చర్చించి ఆపైని పనివాళ్ళ మస్తరు వేసికొని వెళ్ళిపోయినాడు, "చనిపోయింది పెద్దాంబోతేనా" అని ఆశ్చర్యపోతూ. చెట్టు పట్టుమునిలివాడు ఏమన్నా ! యింకా రాలేదు సందెలడ్డాకానీ తన కొడుకని, తోచక—"చచ్చిపోయింది పెద్దాంబోతేనా" అని ఆశ్చర్యపోతూ కొత్తయింటి పునాది త్రవ్వపట్టుకు ఎల్లాగో మెల్ల మెల్లగా చేరుకోసాగాడు.

కాని పునాది పనిలోవున్న యిద్దరూ మగవాడూ ఆడదీ ఆ యిద్దరూ మంచి యౌవన పటిష్టంతో పనిచేస్తూ ప్రపంచంలో చావువచ్చినా బ్రదుకువచ్చినా తమ కక్కరలేదన్నట్టు త్రవ్వతూ తట్టకెత్తుకుంటూ తదేకాగ్రతలో మునిగిపోయి వున్నారు.

కొనపొద్దులో ఆకాశం తుద ఎఱ్ఱబారేటప్పటికి, నాడు తీసిన పునాది లోతులోంచి, మగవాని ఎఱ్ఱపాగా, ఆడదాని తల మీది గడ్డిచుట్టుమాత్రం పైకగపిస్తున్నాయి. అంచుకువెళ్ళి వారిగిచూస్తేనేగాని వాళ్ళ శరీరాలు కాపడవు ? ఏదృగంచలం పంచికొంచినా విస్పష్టంగావు వాళ్ళ మనోనేత్రాలు !

ఎంతలాల్మట్టి ఎంత బొమ్మరాయి నాడు భూమినుంచి విడగొట్టినారో వాళ్ళు ! చెప్పశక్యంగాదు ! అంతపని వాళ్ళు చేసి చూపించారూ అంటే ఎవరికి చూపించారు ? అసలు ఎవరికి అగపించారు వారు ? అంతా పని ! పని ! పని !

* * *

"నెలొడిపినట్టుందిరా !" అంది తట్ట కిందపడేసి. "ఇది గుత్తపనే ! అత్తపనికా" దంటూ బెల్లు విరిచాడు. విరిచిన బెల్లుమీద తట్టబోర్లించి, ఎలా నిలుచున్న అందంతో అలా

నిలుచుండిపోయింది జవరాలు. యువకుడు—" ఒక్కముద్దు " అన్నాడు గుసపం జారేసి—ఏమిజిత !

పునాది పైఅంచుని ముసిలివాడు—" ఆకలి ! చలి !" యని అంటూ తొంగిచూస్తూ ఎదో అనడోయి. నీరసిల్లి— " నేనున్నూ అలాగే పునాది తవ్వులోనే తొలిముద్దు దొద్ద గొన్నాను ! రాదది మళ్ళీని !" అని చవ్వగా చప్పరించి వొక్క పెద్ద నిట్టూర్పు నింగిని నిలిచిపున్న లెక్కచుక్కలకేసి విడుస్తూ విష్ణుపథం సాధించాడు.

.... ... ... .... ....

## ఉత్ప్రేక్షలు - ఉత్తుత్తి కబుర్లు

నేనోరోజున కాలినడకను రాజమండ్రిలో నడుస్తూన్నాను. వర్వ సాధారణంగా కాలినడకనే వెడుతూంటాను. కాని ఆ రోజున సాగడంలో, ఒక ప్రయోజనం ఆసించి నావిహారం పొడిగించాను. అదేమీలేదు !—" వచ్చిన వరద ఏలాగూ వచ్చింది. తెచ్చిన నష్టం ఏలాగూ తెచ్చింది నదీమతల్లి ! అది ఎక్కడ గండి కొట్టిందో ఆ స్థలమైనా చూడవద్దా ?"—అని—ఎదో గమ్య స్థానం పెట్టుకు, అదే పోవడం పోయాను పోతగట్టంట !

పోతూవున్నకొద్దీ, పొడూగుతా—" చిన్నగండి పెద్ద గండి, అబ్బోరబ్బో : ఎంత గండిపడింది !" అనేలా స్మశానాల చింతకాడపడ్డ మహాగండి కనబడింది. బంటావాళ్లు ఊరికే తవ్వి పోసేస్తూన్నారు పొలంలో మట్టితీసి గట్టున ; కంకరరాళ్లు మట్టేస్తున్నారు ; ఎంజినీర్లు తనిఖీ చేస్తున్నారు ; కంట్రాక్టర్లు